సీఎంపై దాడి హేయం

ఓర్వలేకే దాడి



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో వచ్చిన ఆదరణ చూసి ఓర్వలేకే ఇటువంటి దాడిని టీడీపీ గూండాలు చేశారు. ప్రజలు బ్రహ్మరథం పడుతుండటంతో టీడీపీ చూడలేకపోతుంది. గతంలో విశాఖపట్నంలో కత్తితో దాడి చేశారు. ప్రస్తుతం రాయితో కొట్టి ఎడమ కంటిని గాయపరిచారు. ఇటువంటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం.

– కొంచాడ రమణమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు, పొందూరు

చర్యలు తీసుకోవాలి..



ప్రజల పక్షాన నిలబడుతున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై ఇటువంటి దాడి చేయడం అమానుషం. కూటమి గూండాలు చేస్తున్న దాష్టీకానికి అడ్డుకట్ట వేయాలి. దీనిని కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌లు తీవ్రంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలి.

– బందారు జైప్రతాప్ కుమార్, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, పొందూరు

దుర్మార్గమైన చర్య



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విజయవాడలో రాయితో దాడి చేయడం దుర్మార్గమై చర్య. ఇటువంటి దాడులు సమంజసం కాదు. సీఎం జగన్ ప్రజలు మద్దతు ఉండడంతోనే టీడీపీ నాయకులు ఇటువంటి చర్యలకు దిగుతున్నారు. సీఎంపై రాయితో దాడి చేయడం అమానుషం.

– మంచు చంద్రయ్య, వీవర్స్ జిల్లా అధ్యక్షుడు, కొరసవాడ గ్రామం, పాతపట్నం మండలం

నిర్భయంగా ఓటు వేయండి



సుభలయలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

హిరమండలం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని కొత్తూరు సీఐ ఆర్.వేణుగోపాలరావు సూచించారు. హిరమండలం, కొండరాగోలు, గులుమూరు, సుభలయ గ్రామాల్లో శనివారం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. అల్లర్లకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక ఎస్సై జి.నారాయణస్వామి, పోలీసులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహాల ప్రతిష్ట



పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

ఎల్.ఎన్.పేట: మండలంలోని రావిచంద్రి గ్రామంలో గల భువనేశ్వర సహిత పరమేశ్వర, సుబ్రహ్మణ్యస్వామి, దక్షిణామూర్తి, నవగ్రహ మానస నాగ బంధ విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ పూజలు శనివారం నిర్వహించామని ఆలయ ధర్మకర్త గాలాల వెంకట చిన్నప్పలనాయుడు అన్నారు. మూడు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.

9 మద్యం సీసాలు స్వాధీనం

బూర్జ: మండలంలోని తిమడాం గ్రామానికి చెందిన కొల్ల వెంకటనాయుడు 9 మద్యం సీసాలు తరలిస్తుండగా తోటవాడ జంక్షన్ వద్ద శనివారం పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై జి.వి.ప్రసాద్ తెలిపారు. వీటి విలువ రూ.1350 ఉంటుందని, ఎటువంటి రసీదులు లేకపోవడంతో స్వాధీనపర్చుకుని, సీజ్ చేశామన్నారు. మద్యం తరలిస్తున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.



సారవకోట: కిమిడిలో మేం సిద్ధం అంటున్న ధర్మాన కృష్ణచైతన్య, వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎల్.ఎన్.పేట: శ్యామలాపురం ఆర్అర్ కాలనీ వద్ద వృద్ధులతో మాట్లాడుతున్న రెడ్డి శ్రావణ్



కొత్తూరు: నేతాజీనగర్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న రెడ్డి ఓం శ్రీకృష్ణ

సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన

- ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన



పాతపట్నం: సీదిలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి సీఎం అవ్వడం ఖాయమని సర్వేలు అన్నీ చెబుతున్నాయని, ఇది చూసి టీడీపీ నాయకులకు వెన్నులో వణుకుపట్టుకుందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. నగిరికటకం, దోమనాపల్లి, మెట్టపేట గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాతపట్నం మండలంలోని సీది గ్రామంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ సారథి జగనన్నను మరోసారి సీఎంను చేయాలని కోరారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. హిరమండలం మండలంలోని గొడియపాడు, లొకొండ, మామిడిజోల గిరిజన గ్రామాల్లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటికింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. సారవకోట మండలంలోని జమచక్రం, రామచంద్రాపురం, కిడిమి, భద్రాచలం, కిడిమి బుడితి గ్రామాల్లో పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎల్.ఎన్.పేట మండలంలోని తురకపేట సెంటర్, శ్యామలాపురం ఆర్అర్ కాలనీ సెంటర్ వద్ద గుడ్ మార్నింగ్ కార్యక్రమం పేరుతో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు, యువ నాయకుడు శ్రావణ్ ఎన్నికల ప్రచారన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని గెలిపించాలని కోరారు. కొత్తూరు మండలంలోని నేతాజీనగర్ కాలనీలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కుమారుడు ఓం శ్రీకృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



జలుమూరు: మెట్టపేటలో మేం సిద్ధం అంటున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పార్టీ శ్రేణులు



హిరమండలం: లొకొండలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

వైఎస్సార్‌సీపీదే విజయం



మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: ఆమదాలవలస నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందుతానని, విజయం మనదేనని స్పీకర్, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం స్పష్టం చేశారు. స్థానిక జేవీఆర్ ఫంక్షన్ హాల్‌లో నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశంలో స్పీకర్ మాట్లాడారు. మనందరం కలిసి పనిచేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేద్దామని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎవ్వరూ చేయలేనంత అభివృద్ధిని చేశానన్నారు. పొందూరులో ఎంజేపీ స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కేజీబీవీలో ఇంటర్, మడ్డువలస కాలువ అభివృద్ధి పనులు, ఎత్తిపోతల పథకాలు, గ్రామాల్లో రోడ్లు, ఇంటింటికీ కుళాయిలు వేశామన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించామన్నారు. మా ప్రభుత్వం మంచి చేసిందనిపిస్తేనే మాకు ఓటు వేయండని అడుగుతున్న దమ్మున్న నాయకుడు సీఎం జగన్ అని కొనియాడారు. రాపాక, కృష్ణాపురం, తోలాపిలో టీడీపీ కార్యకర్తలకే టీడీపీ కండువాలు వేశారని ఎద్దేవా చేశారు. నాడు–నేడులో పాఠశాలల నిర్మాణాలు, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు కూన రవికి కనిపించటం లేదా? అని ప్రశ్నించారు. పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, కాళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల లక్ష్మణరావు (రామారావు), సరుబుజ్జిలి ఎంపీపీ కిల్లి సత్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ పప్పల రమేష్ కుమార్, సర్పంచ్ రేగిడి లక్ష్మి, పొందూరు పట్టణ అధ్యక్షుడు గాడు నాగరాజు, పీఏసీఎస్ కొంచాడ రమణమూర్తి, వాణిజ్య విభాగం రాష్ట ప్రధాన కార్యదర్శి బందారు జైప్రతాప్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ బాడాన సునీల్, నాయకులు కిల్లాన సూర్యారావు, కాకర్ల రాజారావు, లోలుగు శ్రీరాములనాయుడు, బాడాన వెంకటక్రిష్ణారావు, గుడ్ల మోహన్, అనకాపల్లి సత్తిబాబు, గోవింద తదితరులు పాల్గొన్నారు.

1,600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

- 35 లీటర్ల సారా స్వాధీనం



స్వాధీనం చేసుకున్న సామాగ్రితో పోలీసులు

మెళియాపుట్టి: మండలంలోని ఎం.సి.పి.కొత్తూరు సమీపంలోని సారా తయారీ స్థావరాలపై టెక్కలి ఎస్ఈబీ సిబ్బంది శనివారం దాడులు చేశారు. ఈ దాడుల్లో 1,600 లీటర్ల బెల్లం ఊటలను ధ్వంసం చేశారు. 35 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. గిరిజన గ్రామాల్లో దాడులు నిర్వహించి సారా తయారీని నిలువరించేందుకు కృషిచేస్తున్నట్లు సిబ్బంది తెలిపారు.

వైఎస్సార్‌సీపీలోకి 40 కుటుంబాలు



పార్టీలో చేరినవారితో చైర్మన్ లక్ష్మణరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): సంక్షేమ, అభివృద్ధి పాలనను చూసి పొందూరు మండలం తుంగపేటకు చెందిన 40 కుటుంబాలు కాళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల రామారావు (లక్ష్మణరావు), తమ్మినేని మురళి కృష్ణ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. శ్రీకాకుళం నగరంలోని కార్పొరేషన్ చైర్మన్ ఇంటి వద్ద శనివారం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వ్యక్తులు మాట్లాడుతూ.. స్పీకర్ తమ్మినేని సీతారాం ఆమదాలవలస నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అలాగే విద్య, వైద్యానికి పెద్దపీట వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వేసిందన్నారు.

కార్పొరేషన్ చైర్మన్ రామారావు మాట్లాడుతూ.. తమ్మినేని సీతారాం గెలుపులో మీరంతా కీలకపాత పోషించాలని కోరారు. పార్టీలో చేరినవారిలో కూన అశోక్‌కుమార్ (లాయర్), కూన వెంకటరావు, కూన సుదీర్, పైడి వైకుంఠరావు, కూన అమ్మాజీ రావు, కూన ఉపేంద్ర, కూన పాపారావు, కూన సన్యాసిరావు, చాపర వెంకటరావు, పైడి వెంకటరమణ, పైడి గోపి, పేడాడ రామినాయుడు, బొడ్డెపల్లి సతీష్, కూన రామన్న, కూన జనార్ధనరావు, కూన సత్తిబాబు తదితరులున్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు



హిరమండలం: కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

హిరమండలం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసులు, అధికారులు వాహనాలను విస్తృతంగా తనిఖీ చేపడుతున్నారు. మండలంలోని గట్టా బ్యారేజీ సెంటర్, హిరమండలం ఏబీ ప్రధాన రహదారిలో పోలీసులు, ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది శనివారం వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ మేరకు ఏఆర్ ఎస్ఐ అప్పారావు మాట్లాడుతూ జిల్లా ఉన్నతధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీసుల అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా రూ.50 వేలకు మించి నగదు తీకువెళ్తే సంబంధించిన పత్రాలు విధిగా చూపాలన్నారు. తనిఖీల్లో పోలీసులకు సహకరించాలని కోరారు.

ఆమదాలవలస: పట్టణ శివారులోని కృష్ణాపురం జంక్షన్ వద్ద సిబ్బందితో కలిసి ఎస్ఐ కె.వెంకటేష్ వాహనాలను తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు రాకపోకలు సాగించాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల కోడ్ ముగిసేవరకు ఎన్నికల సంఘం నిబంధనలను ప్రతిఒక్కరూ పాటించాలన్నారు. మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఓటు హక్కుపై అవగాహన



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వెలుగు సిబ్బంది

ఆమదాలవలస రూరల్: విలువైన ఓటు హక్కును ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని ఏపీఎం పైడి కూర్మారావు అన్నారు. మండలంలో వంజంగి గ్రామంలో ఓటు వినియోగంపై అవగాహన ర్యాలీని శనివారం నిర్వహించారు. ఓటు విలువను గుర్తించి ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటును వజ్రాయుధంలా వాడాలన్నారు. ఈ ర్యాలీలో వెలుగు క్లస్టర్ కో ఆర్డినేటర్ రమణ, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు పైడి సుజాత, వీఓఏలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామా



నరసన్నపేట: రాజీనామా పత్రాలు అందజేస్తున్న గొట్టిపల్లి వలంటీర్లు



నరసన్నపేట: సచివాలయం–3లో రాజీనామా చేస్తున్న వలంటీర్లు

నరసన్నపేట: మండలంలోని సత్యవరం రూరల్ సచివాలయం పరిధి గొట్టిపల్లి పంచాయతీలో ఉన్న ఏడుగురు, నరసన్నపేట–3 సచివాలయం పరిధిలో ఐదుగురు వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. పంచాయతీ కార్యదర్శులకు రాజీనామా పత్రాలు అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు అవ్వ రవి, దండి జయప్రకాశ్, పి.సాయిప్రసాద్ నిలిచారు.

పాతపట్నం: మండలంలోని సీది గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న 9 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలు పంచాయతీ సెక్రటరీ జ్ఞానేశ్వరీకి అందజేశారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేస్తామన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లి సీఎంను గెలిపించేందుకు సైనికుల్లా పనిచేసితీరుతామన్నారు.

ఎల్.ఎన్.పేట: మండలంలోని పెద్దకోట–1 గ్రామ సచివాలయం పరిధిలో పనిచేస్తున్న 16 మంది గ్రామ వలంటీర్లు వారి ఉద్యోగాలకు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను గ్రామ సచివాయం కార్యదర్శికి అందజేశారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజా సేవ చేస్తున్న తమపైన చంద్రబాబు, పవన్‌కల్యాణ్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆందోళన చెందారు. రాజీనామా చేసిన వారిలో తిరుపతి పాణిగ్రహి, పి..సూర్యకళ, గిరిబాబు, బి.దుర్గయ్య, ఎం.లావణ్య, ఢిల్లేశ్వరి, జగదీశ్వరరావు తదితరులున్నారు.



పాతపట్నం: రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు



ఎల్.ఎన్.పేట: రాజీనామా చేసిన గ్రామ వలంటీర్లు